నీలగిరి వార్త
మన కోసం మన వార్త

### మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం

# ముగిసింది...

- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి



లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి..

# మన మధ్య బలమైన సహకారం అవసరం:

- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి



డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ...మిగతా 2 లో...

# జపాన్ రక్షణ మంత్రి ప్రధాని మోదీని కలిశారు

న్యూ ఢిల్లీ,ఆగష్టు 20, నీలగిరి వార్త

అధికారిక పర్యటన నిమిత్తం భారతదేశంలో ఉన్న జపాన్ రక్షణ మంత్రి షింజిరో కోయిజుమి, గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని భేటీ చేశారు. ఈ సమావేశంలో, 2026 జూలైలో జరిగిన 16వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం భారతదేశాన్ని సందర్శించిన జపాన్ ప్రధానమంత్రి సనాయే తకైచీతో తాను జరిపిన సవివరమైన చర్చలను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారంలో స్థిరమైన పురోగతిని కూడా ఆయన ప్రశంసించారు. భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక మరియు ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై తన దార్శనికతను ప్రధాని వివరించారు. ఇండో-పసిఫిక్ మరియు ఇతర ప్రాంతాలలో శాంతి, స్థిరత్వం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడంలో ద్వైపాక్షిక రక్షణ మరియు భద్రతా సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. రక్షణ రంగంలో, ముఖ్యంగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం కింద సహ-అభివృద్ధి మరియు సహ-ఉత్పత్తి కార్యక్రమాలలో భారతీయ కంపెనీలు మరియు స్టార్టప్‌లతో భాగస్వామ్యం కావడానికి జపాన్‌కు ఉన్న అవకాశాలను కూడా ప్రధాని మోదీ హైలైట్ చేశారు. ద్వైపాక్షిక రక్షణ సహకారంలో పురోగతిపై కోయిజుమి ప్రధానమంత్రికి వివరించారు మరియు భారతదేశంతో సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి జపాన్ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు.



# ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్: గూడూరు జంక్షన్ కష్టాలకు చెల్లుచీటి

అమరావతి,ఆగష్టు 20,నీలగిరి వార్త

గూడూరు-గుమ్మిడిపూండి మధ్య 3, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం రూ. 2,229 కోట్ల అంచనా వ్యయంతో 90 కిలోమీటర్ల మేర నిర్మాణం గూడూరు జంక్షన్‌లో రద్దీ తగ్గి, మరిన్ని రైళ్లకు అవకాశం నాలుగేళ్లలో ప్రాజెక్టు పూర్తి.. కృష్ణపట్నం, శ్రీహరికోటలకు మెరుగవనున్న కనెక్టివిటీ నిర్ణయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే కీలకమైన రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. గూడూరు-గుమ్మిడిపూండి మధ్య 90 కిలోమీటర్ల మేర మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (జజజూా) బుధవారం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,229 కోట్లుగా నిర్ణయించారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం డబుల్ లైన్‌గా ఉన్న ఈ మార్గాన్ని నాలుగు లైన్లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, మరిన్ని ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడిపేందుకు వీలవుతుందని వివరించారు. దదం లభించడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తిరుపతి ఎంపీ గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ అదనపు ట్రాక్‌లు ప్రాంతీయ అభివృద్ధికి, ప్రగతికి బాటలు వేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొంటూ కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపినందుకు రైల్వే మంత్రికి ఎంపీ గురుమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్‌పై అమిత్ షా

# ఫైర్...



- 1937 నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందన్న అమిత్ షా
- ఆ నిర్ణయంతో ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చిందని విమర్శ
- బంకించంద్రుడి రచనను కాంగ్రెస్ అవమానిస్తోందని షా ఆరోపణ
- పూర్తి వందేమాతరంతో దేశ ఐక్యత బలోపేతమవుతుందన్న షా

రాహుల్ నాయకత్వంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శ వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు."1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. ...మిగతా 2 లో...

### రూపురేఖలు మార్చే జహీరాబాద్ ప్రాజెక్ట్.. 2028 నాటికి పూర్తికి

# తెలంగాణ సర్కార్ ప్లాన్...

- 2028 మార్చి నాటికి మౌలిక సదుపాయాల పూర్తికి ప్రణాళిక
- మొదటి దశలో 3,245 ఎకరాల్లో పారిశ్రామిక నగరం నిర్మాణం



జహీరాబాద్ ఇండస్ట్రియల్ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2028 వన్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇటీవల వెల్లడించారు.జాతీలకు సిద్ధంగా ఉండేలా జహీరాబాద్ పారిశ్రామిక నగరాన్ని తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ...మిగతా 2 లో...

# మూడు రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్.. సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదన

అమరావతి,ఆగష్టు 20, నీలగిరి వార్త

అమరావతి, బెంగళూరు, చెన్నైలను కుప్పం మీదుగా అనుసంధానం గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం విభజన సమస్యలను త్వరగా తేల్చాలని కేంద్రానికి విజ్ఞప్తి దక్షిణ మండల మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక సూచనలు దక్షిణ భారతదేశంలోని మూడు కీలక రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులను కలుపుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. మూడు రాష్ట్రాల రాజధానులు, ప్రధాన పారిశ్రామిక కేంద్రాలైన అమరావతి, బెంగళూరు, చెన్నైలను అనుసంధానించే ఈ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టును చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తన నియోజకవర్గమైన కుప్పం మీదుగా ఈ కారిడార్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. గురువారం మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ మండల మండలి సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మూడు నగరాలు ఇప్పటికే పారిశ్రామికంగా, సాంకేతికంగా గణనీయమైన అభివృద్ధి సాధించాయని, వాటి మధ్య హై-స్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేస్తే రవాణా వ్యవస్థ బలోపేతమై ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని చంద్రబాబు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని, ఇది దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమావేశంలో, దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చంద్రబాబు మరో ముఖ్యమైన సూచన చేశారు. దక్షిణాదిలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం వంటి వాటిని.. ఉత్తర భారతదేశంలోని వారణాసి, అయోధ్య, చార్‌ధామ్ వంటి ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ.





# తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

- రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్20నీలగిరి వార్త.

తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బల్లల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

# ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత

- అడ్డుకుని దేవరుప్పలకు తరలించిన పోలీసులు

జనగామ,ఆగస్ట్20నీలగిరి వార్త.:

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాలువ బాట కార్యక్రమంతో జనగామ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

...మిగతా 2 లో...




# ఏపీ మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు.. రంగంలోకి డోర్నియర్ విమానాలు, హెలికాప్టర్

అమరావతి,ఆగష్టు 20,నీలగిరి వార్త

సముద్రంలో గల్లంతైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు మత్స్యకారుల కోసం గాలింపు ముమ్మరంగా సాగుతోంది. నేవీ, కోస్ట్‌గార్డ్ రంగంలోకి దిగాయి. రెండు డోర్నియర్ విమానాలు, ఓ హెలికాప్టర్, ఏడు నౌకలతో గాలిస్తున్నారు. విశాఖపట్నం నుంచి పారాదీప్ దిశగా నేవీ నౌకలు విస్తృతంగా గాలిస్తున్నాయి. విశాఖ, కోల్‌కతా, చెన్నై నుంచి డోర్నియర్ విమానాలు గాలింపు చర్యల్లో పాల్గొంటున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు గాలింపు చర్యలపై సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించి మత్స్యకారులను సురక్షితంగా తీసుకురావాలని



## దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.సి.సి విద్యార్థుల ఎంపిక

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), దేవరకొండలో ఎన్ సి సి విభాగం ఆధ్వర్యంలో " 2026-27 విద్యా సంవత్సర విద్యార్థులకు ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్గొండ 31 బెటాలియన్ పి ఐ స్టాఫ్ విద్యార్థులకు ఫిజికల్ టెస్ట్ మరియు మెడికల్ టెస్ట్ తో పాటు రిటర్న్ టెస్ట్ ఎగ్జామ్ నిర్వహించి మొత్తం ప్రథమ సంవత్సర క్యాడెట్స్ ని 22 మందిని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్సిసి సిటిఓ జి కోటయ్య,సుబేదార్ కొమ్ము మల్లయ్య, హవల్దార్ మల్కప్ప కట్టి, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి. లింగారెడ్డి, డా కె.రేణుక, శివకృష్ణ, మధు, తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.






# శక్తి స్కీం 97 జీవో రద్దు చేయాలి

### బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ నీలగిరి వార్త

శక్తి' స్కీమ్, జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ, పాలిటెక్నిక్ విద్యను 'శక్తి' (స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్స్) విభాగంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను పీపీపీ మోడ్‌లోకి తీసుకెళ్లడం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టే ప్రమాదం ఉందని బొడ్డుపల్లి కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందాల్సిన సాంకేతిక విద్యపై ప్రైవేట్ భాగస్వామ్యం పెరిగితే భవిష్యత్తులో ఫీజుల భారం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. దీనివల్ల పేద విద్యార్థులు సాంకేతిక విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆరోపించారు.విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు పాలిటెక్నిక్ విద్యార్థులను ప్రైవేట్ విశ్వవిద్యాలయాల వైపు నెట్టడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. గతంలో పాలిటెక్నిక్ విద్య పూర్తిచేసిన విద్యార్థులకు నేరుగా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశించే లెటరల్ ఎంట్రీ అవకాశం ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం తీసుకుంటున్న విలీన నిర్ణయాల వల్ల ఆ సదుపాయానికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని, తద్వారా విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు అదనపు సమయం, ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తుందని తెలిపారు.విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచాల్సిన ప్రభుత్వం, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా బలహీనపరిచే నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. విద్యాశాఖను మరింత పటిష్టం చేసి ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, ఉపాధి అవకాశాలను పెంచాలని డిమాండ్ చేశారు.గతంలో విజయవంతంగా అమలైన సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిలిపివేస్తూ విద్యార్థుల ఆశలను అడియాశలు చేయడం సరికాదని బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. ఇప్పటికే గురుకుల విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యం చూపుతున్న ప్రభుత్వం, ఇప్పుడు ఉన్నత విద్యపై కూడా ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకుంటే పేద విద్యార్థులు చదువును మధ్యలోనే వదిలే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 'శక్తి' స్కీమ్, జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి, పాలిటెక్నిక్ విద్యను ప్రభుత్వ ఆధ్వర్యంలోనే



కొనసాగించాలని బీఆర్ఎస్వీ తరపున బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.

## దేవరకొండ లో రాజీవ్ గాంధీ 82 వ, జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎండి రైస్ హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు . పేదలు బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ బత్తుల అమర్ ఉమర్ ఖాసిం సమీర్ బుషారాజు రాములు, మహమ్మద్ కైసర్, మహమ్మద్ ఇక్రమొద్దీన్, రఘు, గౌడ్, విజయ్ ,రఘు ,సన్ని, శివ నేతల శ్రీను హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ పట్టణంలో బొడ్రాయి పండగ ( విగ్రహ ప్రతిష్ట )ఏర్పాటు చేయాలని కోరుతున్న పట్టణ ప్రజలు

### బొడ్రాయి పండుగ నిర్వహించాలని పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో గల పాత పోలీస్ స్టేషన్ వద్ద గల బొడ్రాయిని పునప్రతిష్టించాలని కోరుతూ దేవరకొండ పట్టణ యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నేతాల వెంకటేశ్ యాదవ్ తెలిపారు. మాట్లాడుతూ తరతరాలుగా దేవరకొండ పట్టణంలో అన్ని కులాల మతాల ప్రజలను సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ధన ధాన్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లని చూపులు చూసిన బొడ్రాయి నేడు నిరాదరణకు గురై భూమిలోకి కూరుకుపోయిందని దానిని తిరిగి పున:ప్రతిష్ట బొడ్రాయి పండగను నిర్వహించాలని యాదవ సంఘం ముందుకు వస్తుందని వారు పేర్కొన్నారు. బొడ్రాయి పండుగ విగ్ర ఆవిష్కరణ కోసం పట్టణంలోని అన్ని కులాలను కలుపుకుంటూ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.



## దేవరకొండలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో (మార్కెట్ ఆఫీస్) నందు ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారుపాకుల సురేష్ గౌడ్,చందపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొండేటి మల్లారెడ్డి హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశవ్యాప్తంగా అనేక సంస్కరణలు తీసుకువచ్చారని ,నేటికీ అవి పేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం అనేక సంస్కరణ తీసుకొచ్చారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు,కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు మెడ సైదయ్య, మూడవత్ సాగర్ నాయక్, ఉమర్ ఖాసీం,నేనావత్ మోతిలాల్,పులిజాల వెంకటయ్య, దుబ్బ చరణ్,కొర్ర కుమార్,పోతురాజు ధనరాజ్,కావటి లింగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, శంకర్ రావు నోముల యాదయ్య,కొమ్మనమోని విజయ్, రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ద్వారా నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలి

### సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 20

మునగాల:నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి పంట పొలాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు గురువారం స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,సాగర్ లో నీటిమట్టం రోజురోజుకు పెరుగుతున్నందున పెరిగిన నీటిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం 530 అడుగుల నీరు ఉన్నందున ప్రభుత్వం వెంటనే నీటిని విడుదకు చర్యలు తీసుకోవాలని చేసి పంటలను కాపాడటంతో పాటు లిఫ్ట్ ద్వారా చెరువులు కుంటలు నింపి ప్రజల యొక్క దాహార్తిని తీర్చాలని రాములు డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా హుజూర్నగర్ కోదాడ ప్రాంతాల్లో వేలాది ఎకరాలు వరి సాగులో ఉందని వేసిన నాట్లు ఎండిపోతున్నాయని రైతాంగం అంత ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు యుద్ధ ప్రాతిపదికన నీటిని విడుదల చేసి చివరి ఆయకట్టువరకు మీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు అట్లాగే జిల్లాలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితి ఏర్పడ్డాయని నాగార్జునసాగర్ ఆయకట్టు ఏతర ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు నాగార్జునసాగర్ ఎడమకాల ద్వారా చెరువుల కుంటలు నింపటం ద్వారా భూగర్భ జలాలు పెరిగి గ్రామాల్లో మంచి నీటిసమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్రకమిటీసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లాఅధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు,రైతుసంఘంజిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుప్రమాదంలో ఒకే కుటుంబాన్ని చెందిన తండ్రి కొడుకు మృతి అత్యంతబాధాకరం. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

### మృతుల కుటుంబాన్ని పరామర్శించి 20వేల రూపాయల ఆర్థిక సహకారం అందించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త:ఆగస్టు 20

అనుకోని రోడ్డు ప్రమాదానికి గురై ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకు అకారణంగా మృతి చెందడం అత్యంత బాధాకరమైన సంఘటన అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గత పది రోజుల క్రితం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన గౌరారపు యలమంద, గౌరారపు లింగయ్య లు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందగా. నేడు ఆకుపాముల గ్రామంలోని మృతుల నివాసంలో నిర్వహించిన ఎలమంద లింగయ్య ల దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా వారి కుటుంబ సభ్యులని మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పరామర్శించారు.

ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకు యలమంద, లింగయ్య లు గత పదిరోజుల క్రితం ముకుందాపురం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారి పై జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందడం తనను తీవ్రంగా బాధించిందని ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ అన్నారు, వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తక్షణ సాయంగా 20వేల ఆర్థిక సాయం అందించారు. ఇంటి యజమానులను కోల్పోయినమృతుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారికి ఆర్థిక సహకారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తనప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు .

ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, ఆకుపాముల పిఎసిఎస్ చైర్మన్ వల్లపురెడ్డి రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కేశగాని నాగేశ్వరరావు , మాజీ ఎంపిటిసి చింతల శ్రీనివాస్, గ్రామ యూత్ అధ్యక్షుడు వీరు. వెంకటనారాయణ షేక్ రషీద్,మట్టయ్య ,గూటి నరేష్, సతీష్ లు పాల్గొన్నారు.



## ముదిగొండ హరిదాస్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ నీలగిరి వార్త

బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు ముదిగొండ హరిదాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హాజరై, ముదిగొండ హరిదాస్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ హరిదాస్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్లు పొట్ట మురళి, పొట్ట మధు, సర్పంచ్ అడారపు హరికృష్ణ, బొడ్డు మల్లేష్, జమీర్ బాబా, గుండాల వెంకట్, మైనంపల్లి ప్రవీణ్, బత్తుల ఆంజనేయులు,ప్రశాంత్, లడ్డు తదితరులు పాల్గొని ముదిగొండ హరిదాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# భారత యువతకి మార్గదర్శకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ..






## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జైపాల్, జగదీశ్వర్ గౌడ్ లు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

యువతకు రాజకీయాల్లో మార్గదర్శకుడుగా నిలిచే నాయకుడు,18 సంవత్సరాలు వయసు ఉన్న వారికి ఓటు హక్కును కల్పించిన మహా నాయకుడు,భారతదేశపు గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి జగదీశ్వర్ గౌడ్ భారత దేశ 7వ ప్రధాని 82వ పుట్టిన రోజును పురస్కరించుకుని వారి జయంతి సందర్భంగా గంగారాం నందు 18 సంవత్సరాలు నిండిన యువతతో కలిసి ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ , శ్రామిక శక్తి అవార్డు గ్రహీత' ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి,టిపిసిసి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి నాయకులతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈరోజు ఐటిలో హైదరాబాద్ నిలబడడా నికి ముఖ్యకారకులు రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణలే అని గుర్తుచేశారు,మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తరువాత,రాజీవ్ గాంధీ 40 సంవత్సరాల వయస్సులో భారతదేశానికి అత్యంత పిన్న వయస్కుడైన ప్రధానమంత్రి అయ్యాడని,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా వారు చేసిన సేవలు ఈరోజు యువతకు ఎంతో మార్గదర్శనంగా నిలుస్తూ రాజకీయాలో రాణించేలా చేస్తుందని అన్నారు. ఓటింగ్ వయస స్సను తగ్గించడం, పంచాయతీరాజ్,టెలికాం , ఐటీ విప్లవం , స్థిరమైన శాంతి ఒప్పందాలను బలోపేతం చేయడం వంటి బహుళ జోక్యాల ద్వారా – 21వ శతాబ్దంలో భారతదేశాన్ని మార్చారని,దేశానికి అతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.దేశానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఈరోజు దేశ ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుని నేడు ప్రపంచ దేశాలకు పోటీ ఇచ్చే స్థానంలో ఉందని,భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశానికీ చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి, టీపీసీసీ లేబర్ సెల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, నాయకురాలు,డివిజన్ అధ్యక్షులు,మహిళల బ్లాక్అధ్యక్షులు ,నాయకులు,కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా నవాబ్ పేట కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి-

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబ్ పెట్ మండలం**

మాజీ ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి రాజీవ్ గాంధీ జయంతి గురువారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన ఫొటోకు పూలమాలలు వేసి అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సమాచార సాంకేతిక విప్లవానికి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదులు చిరస్మరణీయమని కొనియాడారు.రాజీవ్‌గాంధీ, ఇందిరా గాంధీ త్యాగస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం రేవంతరెడ్డి నేతృత్వం లోని ప్రజాప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ, అభివృద్ధి, ఉద్యోగాలకల్పనకు కృషి చేస్తుందని అన్నారు.యువతకు ఓటు హక్కు కల్పించిన మహానీయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,సర్పంచులు జగన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్స్ ఖదీర్, రాజశేఖర్,ఆంజనేయులు,సీనియర్ నాయకులు రంగారెడ్డి, నాగిరెడ్డి,మాణిక్యం, శ్రీనివాస్ రెడ్డి,సంగమేష్, రవీందర్,విజయ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారంలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని విగ్రహం కి పూల మాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ ప్రగతి లో కీలక పాత్ర పోషించారు. ఈ దేశానికి యువతే వెన్నెముక ఆ యువతకు రాజ్యాధికారం నిర్ణయించే హక్కు వుండాలన్న సంకల్పంతో 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించారు. అలాగే సాంకేతికత ద్వారానే దేశ యువతకు ఉపాధి, దేశ అభివృద్ధికి దోహదం చేస్తుంది అనే దృఢ విశ్వాసంతో సాంకేతికతను వినియోగంలోకి తీసుకురావడానికి కృషి చేశారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ చివరి శ్వాస వరకూ దేశాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు అని తెలిపారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన వారికి ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి సాంబశివరావు, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, కావూరి ప్రసాద్,మన్నె నరేందర్ ముధిరాజ్, కార్తీక్ పలువురు యువతీ యువకులు, మహిళా నాయకులు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిమెంటు లోడింగ్ లో తాండూరు లారీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- 15 రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ధర్నా చేపడతాం
- లారీ వెల్ఫేర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ గని

**తాండూరు, ఆగస్టు 20:**

సిమెంటు లోడింగ్ లో తాండూరు లారీలకు ప్రాధాన్యత ఇవ్వాలని లారీ వెల్ఫేర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ గని లారీ వెల్ఫేర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ గని డిమాండ్ చేశారు. 15 రోజుల్లో సమస్య పరిష్కారం కాకపోతే ధర్నా చేపడతాం హెచ్చరించారు. గురువారం తాండూర్ మండలం పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి డిమాండ్ నోటీసు అందజేశారు. అనంతరం తాండూర్ లారీ అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తాండూరు ప్రాంతంలో 600 లారీ ఓనర్లు ఉన్నారని వారికి మొదటి ప్రాధాన్యత ఆదాని సిమెంట్ ఫ్యాక్టరీ, విశాఖ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆ తరువాత ఇతర ప్రాంతాల లారీలకు



ఇవ్వాలని పేర్కొన్నారు. పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో డీసీఎం లారీలకు ప్రాధాన్యత ఇవ్వడం వలన స్థానిక లారీలకు లోడింగ్ దొరకడం లేదని, వారం రోజుల వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుంది అన్నారు. లారీలకు ఇన్సూరెన్స్ లు, డీజిల్



ధరలు పెరగడం వలన లోడింగులు లేకపోవడంతో కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాండూరు లారీలకు లోడింగ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదాని కంపెనీ యాజమాన్యానికి డిమాండ్ నోటీసు అందజేయడం జరిగిందన్నారు. వారం , 15 రోజుల్లో సమస్య పరిష్కారం చేసే విధంగా చూస్తామని కంపెనీ యజమాన్యం హామీ ఇచ్చినట్లు వివరించారు. లేనియెడల కంపెనీ ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శివకుమార్,సహాయ కార్యదర్శి పైసలుదిన్, జాయింట్ ట్రెజరర్ సల్లావుద్దీన్, సభ్యులు ముజీబ్, ఇర్ఫాన్, ఖదీర్, మౌలానా, మహేందర్ రెడ్డి, జావీద్, అంజి, గులాం, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా నవాబ్ పేట కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి-

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబ్ పెట్ మండలం**

మాజీ ప్రధానమంత్రి, ఆధునిక భారత నిర్మాణ శిల్పి రాజీవ్ గాంధీ జయంతి గురువారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన ఫొటోకు పూలమాలలు వేసి అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సమాచార సాంకేతిక విప్లవానికి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదులు చిరస్మరణీయమని కొనియాడారు.రాజీవ్‌గాంధీ, ఇందిరా గాంధీ త్యాగస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం రేవంతరెడ్డి నేతృత్వం లోని ప్రజాప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ, అభివృద్ధి, ఉద్యోగాలకల్పనకు కృషి చేస్తుందని అన్నారు.యువతకు ఓటు హక్కు కల్పించిన మహానీయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్,సర్పంచులు జగన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్స్ ఖదీర్, రాజశేఖర్,ఆంజనేయులు,సీనియర్ నాయకులు రంగారెడ్డి, నాగిరెడ్డి,మాణిక్యం, శ్రీనివాస్ రెడ్డి,సంగమేష్, రవీందర్,విజయ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




## సామ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

## నవాబ్ పేట్ మడల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుక

## చిత్రపటానికి పూలమాలలు వేసి



## నివాళులు అర్పించిన మండల అధ్యకులు సామ వెంకట్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

ఈ సందర్భంగా సామ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన దార్శనిక నాయకులు. దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు తీసుకెళ్లడంలో, సమాచార సాంకేతికతకు ప్రాధాన్యత కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా యువతకు అవకాశాలు కల్పించడం, విద్య, సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించడం ద్వారా ఆధునిక భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేశారు.స్థానిక సంస్థల్లో యువతకు, మహిళలకు ప్రాతినిధ్యం పెరగాలనే ఆలోచనలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారు. దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే రాజీవ్ గాంధీ గారి కలలను సాకారం చేయడం మనందరి బాధ్యత అని అన్నారు.రాజీవ్ గాంధీ గారి సేవలు, త్యాగాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని సామ వెంకట్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య ,ప్రభాకర్ రెడ్డి ,సర్పంచులు నరసింహ రెడ్డి ,నర్సింలు ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్ ,లక్మణ్ ,మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శేఖర్ ,రమేష్ మహేందర్ రెడ్డి ,అశోక్ , జనార్ధన్ రెడ్డి , కుమార్ , మహేందర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కు రాజీనామా చేసిన కదిరికోట బతుకమ్మ.

**ఎమ్మిగనూరు ఆగస్టు 20 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు నియోజకవర్గ కేంద్రంలోనినవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బతుకమ్మ తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొన్ని కారణాలవల్ల తను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.తను నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ లో గత ఐదు సంవత్సరాలుగా జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కొనసాగానని దగా పడిన బాధితుల పక్షాన, పేద బడుగు బలహీన వర్గాల పక్షాన,అనగారిన వర్గమైన దళితుల పక్షాన నిలిచి ఎన్నో రాజీలేని పోరాటాలు చేశానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఎమ్మిగనూరు, హొలగుంద, ఆలూరు,ఆదోని, పత్తికొండ, మంత్రాలయం, గోనెగండ్ల తదితర ప్రాంతాలలో నే కాకుండా కర్నూలు జిల్లా మొత్తం లో దళితులకు ఎక్కడ ఏ అన్యాయం జరిగిన తాను ముందుండి ఆ బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడి వారి పక్షాన నిలబడి ఎస్సీ ఎస్టీ కేసులు కట్టించి ఏ ఆర్థిక స్వలాభాల కోసం లొంగకుండా నన్ను నమ్మిన వారికి రాజీ లేని న్యాయం చేశానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉదాహరణకు ఊరు మొత్తం ఏకమై కల్లుకుంటలో దళిత మహిళ ను వివస్త్రను చేసిన ఘటనలో తను ముందుండి ఆ బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని అవిశ్రాంత పోరాటం సుమారుగా 38 మందిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇది ఒక చారిత్రాత్మక విజయమని ఆమె పేర్కొన్నారు.ఇంకా పలు ఘటనలను ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. కానీ కొన్ని అనివార్య కారణాల చేత నేడు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కు రాజీనామా చేస్తున్నట్లు ఆమె మరొక్కసారి పేర్కొన్నారు. త్వరలోనే తన భవిష్యత్ ప్రణాళికను భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు.



## శ్రీ రాఘవేంద్ర స్వామి 355 ఆరాధన ఉత్సవాలకు హాజరు కావాలని మంత్రి టీజీ భరత్ కు ఆహ్వాన పత్రిక అందజేత

**మంత్రాలయం ఆగస్టు 20 నీలగిరి వార్త**

మంత్రాలయంశ్రీ రాఘవేంద్ర స్వామి వారి 355 వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 2 వరకు జరిగే సప్తరాత్రోత్సవాలకు హాజరు కావాలని కోరుతు పీఠాధిపతి ఆదేశానుసారం శ్రీ మఠం ఏవో.మాధవ శెట్టి,పురాణిక్ ఆచార్ వీరు కర్నూల్ లోని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ నివాసంలో ఆయనను కలిసి శ్రీ రాఘవేంద్ర స్వామి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.



## మంత్రాలయం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం ఆగస్టు 20 నీలగిరి వార్త**

మంత్రాలయం:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన 45 రోజుల ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 25 వ రోజు మంత్రాలయం టౌన్ రాఘవేంద్రపురం లో మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, యువ నాయకులు ఎన్.రాజారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి,కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వారు వివరించారు.అలాగే ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, వారి అభిప్రాయాలను స్వీకరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ.లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, టీడీపీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ వరదరాజు,బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్న బీమన్న,డీసీసీ తిమ్మప్ప, క్లస్టర్ ఇంచార్జి పవన్,మల్లి, మేకల నరసింహ,రాఘవేంద్ర,డేవిడ్, మారెప్ప, నరసింహ ఆచారి, నరసింహ,భీమా,చిలకలడోన హనుమంతు,వగరూరు పవన్, కల్లుదేవకుంట రాఘున్న, మల్లయ్య, బీమా, చెట్నీపల్లి నాగేష్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దళితవాడల సమస్యలపై పోరుబాట. కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాలు...





**ఎమ్మిగనూరు, ఆగస్టు 20 నీలగిరి వార్త**

దళితవాడల్లో నెలకొన్న మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన "సామాజిక శంఖారావం" జీపు యాత్రకు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎస్.రాధాకృష్ణ జెండా ఊపి శ్రీకారం చుట్టారు.కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్. తిమ్మన్న అధ్యక్షతన ఎమ్మిగనూరు పట్టణంలోని 10వ వార్డు ఎస్సీ కాలనీ నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దళితవాడల్లో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మిగనూరు మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి కేవీపీఎస్ నాయకులు, ప్రజలను కలుసుకుని ఈ నెల 24న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే మహాధర్నాకు వేలాదిగా తరలిరావాలని పిలుపునివ్వనున్నట్లు చెప్పారు.గత నెల రోజులుగా మండలంలోని సుమారు 20 గ్రామాల్లో దళిత పేటలను సర్వే చేసి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. సమస్యలను గ్రామ సచివాలయాల ద్వారా సంబంధిత అధికారులకు వినతిపత్రాల రూపంలో అందజేసినా స్పందన కనిపించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 3న సర్వే చేసిన గ్రామాల ప్రజలతో కలిసి ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.అయినా ఇప్పటివరకు అధికారులు కనీసం ఒక్క గ్రామాన్ని కూడా సందర్శించి సమస్యలను పరిశీలించకపోవడం దళితుల సమస్యల పట్ల అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని నాయకులు మండిపడ్డారు. 80 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలోనూ దళితులకు అంత్యక్రియలు నిర్వహించేందుకు కనీస స్మశాన స్థలం లేకపోవడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న స్మశానవాటికల్లో కూడా కనీస సౌకర్యాలు లేకపోవడం దారుణమన్నారు. దళితవాడల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజల ప్రాథమిక హక్కులను పట్టించుకోకుండా అధికారులు కాలయాపన చేస్తే ఇక సహించేది లేదని హెచ్చరించారు. ఈ నెల 24న ఎమ్మిగనూరు మండలంలోని దళితవాడల సమస్యల పరిష్కారం కోసం భారీ స్థాయిలో కలెక్టరేట్‌ను ముట్టడించి, తమ డిమాండ్లను ప్రభుత్వానికి గట్టిగా వినిపిస్తామని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుమాల అంతోని, బి. రాముడు, సుమాల రాజు, గుడేకల్ ఆనందు, సురేష్, గుంటెప్ప, కలగొట్ల రంగన్న, కృష్ణ, మద్రి హుస్సేన్ అప్ప, దావీదు, ఏసు, రంగన్న, మార్కు, మోహన్, డేవిడ్, సుభాన్, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ: ఉప్పల శ్రీనివాస్ గుప్తా

### 2,500 మంది విద్యార్థులతో ఘనంగా సద్భావన ర్యాలీ

**నీలగిరి వార్త:**

దివంగత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహానాయకుడని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం కాంగ్రెస్ నాయకులు కట్టె శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ సద్భావన ర్యాలీని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, పలు రంగాల ప్రతినిధులతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రారంభించారు. ఐడీపీఎల్ డీ-మార్ట్ నుంచి చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 2,500 మంది విద్యార్థులు భారీ జెండాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించడం, స్థానిక ప్రభుత్వాల బలోపేతం, టెలీకాం మరియు సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం, విద్యా విధానంలో సంస్కరణలు చేపట్టడం, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడం వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అనంతరం పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు, తెలంగాణ బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్, ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామినేని ఉప్పలరావు, రాష్ట్ర ఐటీ విభాగ అధ్యక్షులు కట్ట రవికుమార్ గుప్తా, కార్యనిర్వాహక అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, తలారి చైతన్య, ఎం.డి. ఆరిఫ్, భారత్ వికాస్ పరిషత్ నరేంద్ర కృష్ణ, ట్రస్మా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు శ్రీనివాస చారీ, బల్వంత్ కుమార్, సామాజికవేత్త మధుబాబు చికిలే, స్కిలోక్రాట్, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్, వెబ్టెక్స్ సందీప్ బల్లెం తదితరులు పాల్గొన్నారు.



# రూపా రెడ్డి హత్యకు నిరసనగా రేపు ప్రైవేట్ స్కూళ్ల బంద్

**నీలగిరి వార్త:**

నల్గొండ జిల్లాలో నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా తెలంగాణవ్యాప్తంగా ఆగస్టు 21న ప్రైవేట్ పాఠశాలల బంద్‌కు తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) పిలుపునిచ్చింది. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ, ఉపాధ్యాయులపై దాడులు, హత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని డిమాండ్ చేశారు. రూపా రెడ్డి హత్యకు కారకులైన విద్యార్థులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రైవేట్ పాఠశాలలను స్వచ్ఛందంగా మూసివేసి నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్థానిక కూడళ్లలో ర్యాలీలు, అనంతరం 12 నుంచి ఒంటిగంట వరకు జిల్లా కలెక్టరేట్లకు చేరుకుని కలెక్టర్, విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పెరుగుతున్న చెడు వ్యసనాలను అరికట్టడంతో పాటు, మాదకద్రవ్యాల విక్రయాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని యాదగిరి కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని చెడు వ్యసనాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయకపోతే పాఠశాలల బంద్‌తో పాటు దశలవారీగా మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారు సురభి రవీందర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డేనియల్ రాజ్, మీడియా కన్వీనర్ డాక్టర్ బోసాని బాలరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి పరశురాం గౌడ్, ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు అంజన్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# దేశానికి సమాచార, సాంకేతిక విజ్ఞానాన్ని పరిచయం చేసిన నవభారత రూపశిల్పి, భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**నీలగిరి వార్త**

దేశ ప్రగతి ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం అని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కేపిహెచ్బి లో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి సత్యం శ్రీరంగం హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు బలమైన బాటలు వేసిన మహానేత రాజీవ్ గాంధీ గారు. 40 సంవత్సరాల వయసు కల్పించడం, పంచాయతీరాజ్,టెలికాం ఐటీ విప్లవం మరియు స్థిరమైనఅతిపిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి మనందరికీ ఎల్లప్పుడూ మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గాలి బాలాజీ, దేశాల్, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, డివిజన్ ల అధ్యక్షులు రాజేష్ శంకర్ గౌడ్, మస్తాన్ రెడ్డి, కలికోట శంకర్, కిలారు శ్రీనివాసబాబు, కొండల్ రెడ్డి, మేకల మైకల్, డైరెక్టర్ ఫణి కుమార్,సాయి బాబు చౌదరి, కృష్ణ రాజ్ పుత్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రజిత, స్వరూప గౌడ్, బచ్చు మల్లి, రామారావు, సరోజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



దివంగత కాంగ్రెస్ అగ్రనేత జాతీయ నాయకుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎం. జి. ఎం. కూడలి లో గల ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు .భారతదేశం 'యువ దేశం'యువశక్తిని సద్వినియోగం చేసుకుంటేనే దేశం వాస్తవ అభివృద్ధి పథంలో మెలుకువస్తుందని రాజీవ్ గాంధీ ఆలోచనలు యువత సాధికారత సాంకేతిక విజ్ఞానం, ఆధునిక భారత నిర్మాణం, ఐక్యత మరియు ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహిస్తూ భారీ మార్గదర్శకత్వాన్ని ఇచ్చాయని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆయన విశ్వాసం మనం నిత్యం జ్ఞప్తిలో ఉంచుకోవాలి.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ రాజీవ్ గాంధీ కి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ శక్తి పై రాజీవ్ గాంధీ ఇచ్చిన స్ఫూర్తి సూచనలు ప్రజలకు మేలు చేశాయని స్ఫూర్తిని నింపాయని కొరివి పరమేష్ అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి , ప్రస్తుత ఎం. ఎల్. సీ. బస్వరాజు సారయ్య, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ డెలిగేటు సభ్యులు టైగర్ నల్లగొండ రమేష్, మాజీ మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాలా వెంకట్రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోరంటల రాజు, తదితర వరంగల్ తూర్పు, పడమర కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలతో టాస్క్ ఒప్పందం.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)తో హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.ఈ మేరకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతికి టాస్క్ జిల్లా అభివృద్ధి అధికారి రామకృష్ణ మామిడాల అవగాహన ఒప్పంద పత్రాన్ని అందజేశారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలపై అవగాహన, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ప్రస్తుత ఉద్యోగ మార్కెట్‌కు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టాస్క్‌తో కుదిరిన ఈ ఒప్పందం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ సంచాలకులు డాక్టర్ గిరిప్రసాద్, సహాయ రిజిస్ట్రార్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# పది పార్టీలు మారిన వారికి కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు.

**సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం.**

**పార్టీకి నష్టం కలిగించేలా బహిరంగ వేదికలపై మాట్లాడటం సరికాదు.**

**డీసీసీ అధ్యక్షుడు అయూబ్ .**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పది పార్టీలు మారిన వారికి కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ అన్నారు. గురువారం ఎంజీఎం సెంటర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి, కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన కార్యకర్తలకు ప్రస్తుతం ఎలాంటి రాజకీయ అవకాశం, గుర్తింపు దక్కిందో చెప్పాలని అయూబ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ కోసం కష్టపడిన వారికా.. లేక అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అంటూ వర్గీకరించిన వారికా అవకాశాలు కల్పించారో స్పష్టం చేయాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కొంతమంది బహిరంగ వేదికలపై అవమానిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అదే వేదికపై ఎలా కొనసాగుతారని అయూబ్ ప్రశ్నించారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.మేము ఐదుగురిని గెలిపించాం" అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించిన అయూబ్, 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి పరకాల నియోజకవర్గంలో పోటీ చేసిన వారు 2023లో కూడా పరకాల నుంచే పోటీ చేసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదేమో కదా అని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీ కొండా సురేఖ కి అనేకసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా అవకాశం కల్పించిందని, అలాగే కొండా మురళి గారికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తన నాయకులు, కార్యకర్తలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తూనే ఉందన్నారు.పార్టీలో టికెట్ ఆశించే వారికి, తమ అభిప్రాయాలు వ్యక్తం చేసే వారికి పార్టీ అంతర్గతంగా ఒక విధానం ఉంటుందని, బహిరంగ వేదికలపై పార్టీకి నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని మహమ్మద్ అయూబ్ అన్నారు.ఇలాంటి వ్యాఖ్యల వల్ల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే స్పందించి తగిన నిర్ణయం తీసుకోవడంతో పాటు, పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకు అండగా నిలవాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ కోరారు.



# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి.






**వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు.వరంగల్ ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఎన్‌హెచ్ఏఐ పీడీ భరద్వాజ్‌తో పాటు రోడ్లు, భవనాలు, మున్సిపల్, ట్రాఫిక్ విభాగాల అధికారులు, ట్రైసిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ల అధికారులు హాజరయ్యారు సమావేశంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగరంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రస్తుతం నగరంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నళ్ల పనితీరు, వరంగల్, హన్మకొండ, కాజీపేట ప్రాంతాల్లో కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సిన జంక్షన్లు, ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్న రోడ్లపై ఆక్రమణలు, తొలగించాల్సిన టెలిఫోన్ మరియు విద్యుత్ స్తంభాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్డు మరమ్మతులు, యూ–టర్నింగ్ ప్రాంతాల్లో సోలార్ బ్లింకర్లు ఏర్పాటు, ఆటో స్టాండ్లకు అనువైన ప్రదేశాల గుర్తింపు తదితర అంశాలపై అధికారులు చర్చించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు కూడా అధికారులు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ట్రైసిటీ పరిధిలో రాత్రి సమయాల్లో వెలుతురు సరిగా లేని 159 ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వీధి దీపాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు. అదేవిధంగా ప్రమాదకర ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, రోడ్డు మలుపులు, అనధికార పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ అధికారులు సూచించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలించడం ద్వారా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలను మరింత స్పష్టంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు.సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, హన్మకొండ ఏసీపీ నర్సింరావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణతో పాటు ట్రాఫిక్ విభాగం అధికారులు, ట్రైసిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఐటికోర్, టి టి ఐ ఇన్స్పెక్టర్లు , మున్సిపల్, ఆర్ అండ్ బి పాల్గొన్నారు.

# క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి.

**బల్దియా కమిషనర్ టి.వెంకన్న.**

**క్రీడా స్ఫూర్తితో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి.**

**విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన కమిషనర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణ పెంచుతాయని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అన్నారు. స్పోర్ట్స్ కౌన్సిల్, ఓఎంసీ సర్కిల్, తెలంగాణ ట్రాన్స్‌కో డిస్కం, వరంగల్ ఆధ్వర్యంలో బల్దియా ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు), ఫుట్‌బాల్ (పురుషులు) టోర్నమెంట్ 2026--27 ముగింపు కార్యక్రమానికి గురువారం కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, ట్రోఫీలను ప్రధానం చేశారుఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, క్రమశిక్షణ వంటి ఉత్తమ లక్షణాలు అలవడతాయని అన్నారు.గెలుపు కంటే క్రీడా స్ఫూర్తితో పోటీలో పాల్గొనడం ముఖ్యమని, గెలుపోటములను సమానంగా స్వీకరించి మరింత పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. ప్రజలకు అత్యవసర వేళలో 24/7 సేవలు అందించడానికి బల్దియా,ట్రాన్కో విభాగాలు ముందజలో ఉంటాయని, సిబ్బందికి ఇలాంటి క్రీడలు ఎంతో ఉపయుక్తమని, ఒక క్యాలెండర్ ఇయర్ లో పగడ్బందిగా పోటీలను నిర్వహించడం ప్రశంసనీయం అని, ఇట్టి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, పాల్గొన్న క్రీడాకారులను ఈ సందర్భం గా కమిషనర్ అభినందించారు.ఈ సందర్భం గా వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరిగింది.ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ మురళి సాగర్, ఎన్ పి డి సి ఎల్ జీఎం హేమంత్ కుమార్, ఎస్ ఈ లు రవీంద్ర, శ్రీనివాసులు,టి వి రావు,ఎస్ఏఓ దేవేందర్ రెడ్డి, విద్యుత్ సౌధ స్పోర్ట్స్ అధికారి జగన్నాథ్,స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ వరంగల్ రాజారెడ్డి, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, స్పోర్ట్స్ నిర్వహణ సభ్యులు శ్యామ్, నరేష్, వెంకటేష్, సృజన, ట్రాన్స్‌కో అధికారులు, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు, క్రీడాకారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచే వ్యాఖ్యలు మానుకోవాలి.

**కష్టకాలంలో వరంగల్ తూర్పు లో పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు న్యాయం జరగాలి.**

**సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను సహించేది లేదు.**

**పార్టీ అంతర్గత విషయాలను బహిరంగ వేదికలపై చర్చించడం సరికాదు.**

**డీసీసీ అధ్యక్షుడు అయూబ్ .**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తల కృషిని విస్మరించకుండా వారికి తగిన గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ అన్నారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేర కార్పొరేషన్ చైర్మన్ సంఘ వెంకటరాజ్యం, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామి రెడ్డి తదితరులతో కలిసి అయూబ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ జెండాను వీడకుండా పార్టీ కోసం నిలిచిన కార్యకర్తల త్యాగాలను గుర్తించాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై ఉందన్నారు.పార్టీ కోసం కష్టపడిన నిజమైన కార్యకర్తలకు ఎంత రాజకీయ ప్రాధాన్యత దక్కుతోంది? కష్టకాలంలో కాంగ్రెస్‌కు అండగా నిలిచిన వారికా.. లేక 'అచ్చ కాంగ్రెస్--పచ్చ కాంగ్రెస్' అంటూ కొత్తగా వర్గీకరణలు చేసుకునే వారికా?" అని అయూబ్ ప్రశ్నించారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పై బహిరంగ వేదికలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని అయూబ్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రిని అవమానించే విధంగా వ్యాఖ్యలు జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, పదవుల్లో ఉన్న నాయకులు అదే వేదికపై కొనసాగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ముఖ్యమంత్రి పదవి గౌరవాన్ని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను కాపాడుకోవడం ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యత" అని అయూబ్ స్పష్టం చేశారు.మేము ఐదుగురిని గెలిపించాం" అంటూ రాజకీయ విజయాలను వ్యక్తిగతంగా చెప్పుకోవడం సరికాదని అయూబ్ అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి పరకాల నియోజకవర్గంలో పోటీ చేసిన వారు 2023లో కూడా అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఉంటే రాజకీయ పరిస్థితులు ఎలా ఉండేవో అందరికీ తెలుసన్నారు. ఎన్నికల్లో వ్యక్తుల కంటే పార్టీ బలం, కార్యకర్తల కృషి, కాంగ్రెస్ నాయకత్వం ముఖ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తన నాయకులకు రాజకీయ అవకాశాలు కల్పించలేదనే విమర్శల్లో వాస్తవం లేదని అయూబ్ అన్నారు. కొండా సురేఖ కి పలుమార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా అవకాశం కల్పించడంతో పాటు, కొండా మురళి కి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి అవకాశాలు కల్పించే సంప్రదాయం ఉంది. పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తగిన సమయంలో తగిన గుర్తింపు లభిస్తుంది. టికెట్ ఆశించడం, రాజకీయ పదవులు కోరుకోవడం, పార్టీపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం ప్రతి కార్యకర్తకు, నాయకుడికి హక్కేనని అయూబ్ అన్నారు. అయితే పార్టీ అంతర్గత అంశాలను బహిరంగ వేదికలపై చర్చిస్తూ పార్టీ ప్రతిష్టకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం మాత్రం సరైన పద్ధతి కాదన్నారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీని బలహీనపరిచేలా మాట్లాడటం వల్ల నష్టం చివరికి కాంగ్రెస్ పార్టీకి, పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలకే జరుగుతుందని హెచ్చరించారు.పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో అంతర్గత విభేదాలను బహిరంగం చేయడం కాకుండా, సమస్యలను పార్టీ వేదికలపై పరిష్కరించు కోవాలని అయూబ్ సూచించారు.పార్టీ క్రమశిక్షణను కాపాడుతూ, కష్టకాలంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండాను మోసిన కార్యకర్తలకు అండగా నిలిచేలా అధిష్ఠానం తగిన నిర్ణయాలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా విగ్రహ ఆవిష్కరణ

నీలగిరి వార్త.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గిరి నగర్ డివిజన్‌లోని ఐడీపీఎల్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బియ్యని శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ నూతన విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్ ముఖ్య అతిథులుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నేతలు కేక్ కట్ చేసి, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, సీనియర్ నాయకులు జేమ్స్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్, పాలకృష్ణ, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ బొట్ల విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు కనకరావు, జలీల్ ఖాన్, బండి శ్రీనివాస్ గౌడ్, ఇరుగు రాధాకృష్ణ, జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శులు గణేష్, జాకీర్, మేకల ఎల్లయ్య, పాషా తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

నీలగిరి వార్త.

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్, బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు రంగా శ్రీనివాస్ గౌడ్ అన్న కుమారుడు కుమార్ గౌడ్ వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అర్బన్ ప్రభారి నందనం దివాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వధూవరులను ఆశీర్వదించి, వారి నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. వధూవరులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

నీలగిరి వార్త.

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు గోపాల్, శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, మల్లేష్, నవీన్ రెడ్డి, పోశెట్టిగౌడ్, లింగం, సత్తయ్య, సంతోష్ బిరాదర్, ఖలీమ్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.



# కొంపల్లి శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు

## ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నీలగిరి వార్త.

సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధిలోని అపర్ణ పామ్ మెడోస్, అపర్ణ పామ్ గ్రోస్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ గురువారం పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్న కొంపల్లిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ నేడు కార్పొరేషన్ స్థాయికి తీసుకువచ్చామని తెలిపారు. గత 12 ఏళ్లలో కోట్లాది రూపాయల నిధులతో నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అపర్ణ పామ్ మెడోస్, అపర్ణ పామ్ గ్రోస్ ప్రాంతాల్లో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని, కొంపల్లి డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ విరాట్, టీపీవో వీణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సువర్ణ, ప్రవీణ్, వినోద్, చింతల దేవేందర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు సంగీత రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, వినోద్, ప్రవీణ్, షన్ను భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నీలగిరి వార్త.:

మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం గాజులరామారం చౌరస్తా వద్ద మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టి, భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ విశేషంగా కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యతనిస్తూ, సాంకేతిక రంగం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, యం. సాగర్, యాదగిరి, దంపబోయిన శ్రీనివాస్, లక్ష్మీనారాయణ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, సుజిత్ రెడ్డి, ఋషి, మధుసూదన్ రెడ్డి, సురేష్ తదితరులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

నీలగిరి వార్త.

నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు 279 రోడమేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 279 రోడమేస్త్రి నగర్ డివిజన్ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్, ఎక్స్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్ పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయి, డివిజన్ నాయకులు రఘు రెడ్డి, రజాక్ షబ్బీర్, మొయిన్, ప్రవీణ్, శంకర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

### ఇందిరాగాంధీ నగర్‌లో రూ.48 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నీలగిరి వార్త.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం గిరినగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ నగర్‌లో రూ.48 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక బస్తీవాసులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెద్దఎత్తున భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు రూ.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఇందిరాగాంధీ నగర్‌లో ఎన్నో ఏళ్లుగా అర్ధాంతరంగా నిలిచిపోయిన సామాజిక భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సిఎంసీ కమిషనర్ సృజనలకు కూన శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కటకం జయరాం, కాంగ్రెస్ నాయకులు ఏర్వ వెంకటరమణ, మహమ్మద్ షాకిర్, బండారు నారాయణ, మోటే శ్రీనివాస్ యాదవ్, స్థానికులు గోపాల్ యాదవ్, శంకర్ గౌడ్, రఫీక్, నవాజ్, శ్రీనివాస్ రావు, చోటు, రిజ్వాన్, మోహన్ గౌడ్, నర్సింగ్ రావు, బలరాం, షకీల్, కృష్ణ, నాగేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్, సంతోష్ భట్, గోపి యాదవ్, యాదయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ స్వందన

### ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన

నీలగిరి వార్త.:

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, దోమల నిర్మూలనకు తగిన జాగ్రత్తలు పాటించాలని చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ సూచించారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో ఉన్న ఠాగూర్స్ పాఠశాలలో విద్యార్థులకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ సహాయ వైద్యాధికారిణి డాక్టర్ కవిత, పాఠశాల కరస్పాండెంట్ బండారు సాయికుమార్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ రజాక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి అధికమయ్యే అవకాశం ఉన్నందున ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమల వృద్ధి కేంద్రాలను ఎప్పటికప్పుడు నిర్మూలించాలని తెలిపారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజల భాగస్వామ్యం, పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ చర్యలతోనే సీజనల్ వ్యాధులను సమర్థంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. అలాగే పాఠశాలలో విలువలతో కూడిన ఆనందదాయక విద్యా విధానాన్ని ఆమె అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నీలగిరి వార్త.

ఐడిపిఎల్ చౌరస్తా వద్ద దివంగత మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా గురువారం నిర్వహించిన రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు, బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సాయిబాబా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాంద్ భాషా, పాలకృష్ణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి, కంప్యూటర్ మరియు టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ బలమైన పునాది వేశారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ ఆధునిక భారత నిర్మాణానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. "యువతే దేశ భవిష్యత్తు" అని విశ్వసించిన రాజీవ్ గాంధీ సేవలు, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ప్రజాసేవలో మరింత అంకితభావంతో కొనసాగుదాం.

# కూకట్పల్లిలో దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.

## నివాళులర్పించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...

నీలగిరి వార్త.

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని కె.పి.హెచ్.బి. కాలనీ, మూసాపేట్, బాలానగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన విశిష్ట సేవలను గుర్తుచేసుకున్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ, సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఆలంపల్లి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి





### కౌన్సిలర్ మంచన్ పల్లి జ్యోతి సురేష్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్: ఆలంపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను 14వ వార్డు కౌన్సిలర్ ంంచన్‌పల్లి జ్యోతి సురేష్, (తెలంగాణ ఉద్యమకారులు) గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని కౌన్సిలర్ జ్యోతి సురేష్ అన్నారు. పాఠశాలలో అవసరమైన తరగతి గదులు, తాగునీరు, పరిశుభ్రత, ఫర్నిచర్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు .విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో కౌన్సిలర్ మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఆలంపల్లి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో భారత రాజ్యాంగంపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాలకు భారత రాజ్యాంగ ప్రతిని బహూకరించారు. కార్యక్రమం అనంతరం కౌన్సిలర్ జ్యోతి సురేష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అవసరమైన నిధులు, మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కౌన్సిలర్ జ్యోతి సురేష్, తెలంగాణ ఉద్యమకారులు కోరారు.

# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా పోతురాజు సుధీర్

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దే భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ చేతుల మీదుగా వినతిపత్రం అందజేత

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బి వి హెచ్ పి యస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా నవాబ్ పేట మండలంలోని చిట్టి గిద్ద గ్రామానికి చెందిన పోతురాజు సుధీర్ నియమితులయ్యారు ఈ మేరకు సోమవారం వికారాబాద్ లో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ పోతురాజు సుధీర్ కు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పోతురాజు సుధీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడోసారి వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు తోపాటు సంఘం వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపిన ఆయన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ వికారాబాద్ జిల్లాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి కృషి చేస్తానని త్వరలోనే ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో ఉన్న అన్ని మండలాలలోనూ నూతన కార్యవర్గాలను ప్రకటించి రాష్ట్ర కమిటీ ఏ పిలుపునిచ్చిన వికారాబాద్ జిల్లాలో విజయవంతంగా పూర్తి చేస్తానని తెలిపారు



# అసమానతలు లేని సమాజన్ని నిర్మిద్దాం





**నవాబుపేట్ మండలం**

### మాదిగలు అన్ని రంగాలలో ఎందుకు రావాలి

### ఎమ్మార్పీఎస్ పరిగి మండల కమిటి అధ్యక్షుడిగా కోస్గి ప్రసాద్ మాదిగ..

### ఎం ఎస్ పి( మహాజన సోషలిస్ట్ పార్టీ) పరిగి మండల అధ్యక్షుడిగా పెద్దరిగల్ల లాజర్ మాదిగ..

### సెప్టెంబర్ 9న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం..

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ. గురువారం ,ఎమ్మార్పీఎస్ పరిగి మండల ఇంచార్జి గుట్టకింది రవి కుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఆయన అద్దెక్షతన ఎమ్మార్పీఎస్ పరిగి మండల కమిటి ఎన్నిక సమావేశం గురువారం పరిగిలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ఇంచార్జి(రాష్ట్ర కార్యదర్శి) గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ,జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవి మాదిగ,చిట్టిగీద్ద కిష్టయ్య. హాజరు అయ్యారుఎమ్మార్పీఎస్, పరిగి మండల కమిటి ఎన్నిక చేశారు..మండల కమిటి అధ్యక్షుడిగా కోస్గి ప్రసాద్ మాదిగ,అధికార ప్రతినిధి నాగులపల్లి శివకుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శులు రమేష్ మాదిగ, రవీందర్ మాదిగ, ఉప అధ్యక్షుడిలు మల్లేశం మాదిగ, ఆనంద్ మాదిగ, నవీన్ మాదిగ,కోశాధికారి శాంసన్ మాదిగ, కార్యదర్శిలు డి, ప్రసాద్, సాయి మాదిగ, అంజయ్య మాదిగ,రమేష్ మాదిగ,సహాయ కార్యదర్శిలు పవన్ కుమార్ బి, భరత్ మాదిగ, ఆర్ ప్రకాష్ మాదిగ, ఆర్ అరుణ్ మాదిగ, గౌరవ సలహదారులు రమేష్ మాదిగ,డప్పు నర్సింలు మాదిగ,లను నియమించారు అనంతరం ఈ సమావేశన్నీ ఉద్దేశించి జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, మాజీ జిల్లా కోడిగంటి మల్లికార్జున్ మాదిగ, రవి మాదిగ, మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ ఫలాలు అందుకోవాలి సూచించారు, మాదిగ జాతి అన్ని రంగాల్లో ముందుకు తేవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ 32సం" రాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు ఎమ్మార్పీఎస్ లక్ష్యం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమేనని అన్నారు మాదిగ జాతి హక్కులు కోసం ఆత్మగౌరం కోసం, శ్రమిస్తున్నారు ఆయన ఉద్యమానికి మద్దతుగా వికారాబాద్ జిల్లా పరిగి మండలం నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు అలాగే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నూతన కార్యవర్గానికై నియామక పత్రాన్ని అందించారు అనంతరం కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని వర్గాలకు అండగా ఉండాలని కమిటి సభ్యులకు సూచించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లాజర్ మాదిగ, వికారాబాద్ మండల ఇంచార్జి చిట్టిగీద్ద కిష్టయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. దాసరి సుధాకర్ మాదిగ, యాలాల్ మండల ఇంచార్జి సూర్య ప్రకాష్ మాదిగ,పూడూరు మండల ఇంచార్జి గంజాయి యేసు మాదిగ,
వి హెచ్ పి ఎస్ నాయకులు విజయ్ కుమార్, దోమ మండల ఇంచార్జి వెంకట్ మాదిగ, పూడూరు మండల అధ్యక్షుడు నరేష్ మాదిగ, నవపేట్ మండల అధ్యక్షుడు శేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ, సింగం మాదిగ, దేవినేనం గూడెం వెంకట్ మాదిగ, డప్పు నర్సింలు మాదిగ, గోపాల్, నందు, నరేష్, అంజి, నర్సింలు, ప్రశాంత్, మొగులయ్య,శ్రీను, నవీన్ మాదిగ, రామకృష్ణ, ఆంజనేయులు, రమేష్ శ్రీను,

# రాగం సుజాత యాదవ్ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి .

**నల్లగండ్ల నీలగిరి వార్త**

తెలంగాణ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్పర్సన్, ప్రముఖ సామాజిక సేవకురాలు కీ.శే. రాగం సుజాత యాదవ్ మృతి పట్ల మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఈ మేరకు నల్లగండ్లలోని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వగృహానికి విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ వారీ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కీ.శే. రాగం సుజాత యాదవ్ చిత్రపటాన్ని ఆవిష్కరించిన సబితా ఇంద్రారెడ్డి .ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాగం సుజాత యాదవ్ మహిళా సాధికారత కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. వారు లేని లోటు ఎవరూ భర్తీ చేయలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలోపలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సత్యభామ సింఫనీ ఆఫ్ స్పైసెస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్లలో సింఫనీ ఆఫ్ స్పైసెస్ రెస్టారెంట్ ప్రొప్రైటర్ శ్రీనివాస్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి టి పి సి సి జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్, బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ సొంత వ్యాపార రంగంలో ముందుకు రావాలి అని అన్నారు. రెస్టారెంట్ దినదినాభివృద్ధి చెందాలని ప్రొప్రైటర్ శ్రీనివాస్ కి లాభాలు చేకూరాలని అన్నారు. శ్రీనివాస్ మంచి రుచికరమైన ఆహారం కస్టమర్స్ కి అందియ్యాలి ప్రజల మన్నలలను పొందాలి వ్యాపార రంగంలో మంచి పేరు సంపాదించాలి వ్యాపారం విజయవంతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మ్యాన్ కొండ విజయ్ , టి కుమార్ ముదిరాజ్, సందీప్ యాదవ్, బేరి చంద్రశేఖర్ యాదవ్, నవీన్ యాదవ్, రాజు గౌడ్, సాయి కృష్ణ పద్మశాలి, నాయి బ్రాహ్మణ కిషోర్, రజక సంఘం రమేష్, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని రెస్టారెంట్ యజమాని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన





### నవాబుపేట్ మండల సర్పంచుల సంఘశీ అధ్యక్షులు. ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండలు యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ కు నవాబుపేట మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండలు యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భరత్ కు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో. ఉపేందర్ రెడ్డి దశరథ్. పార్టీ నాయకులు కార్యకర్తలు జ్యోతి భీమ్ భరత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన బలోపేతం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గం దొమకొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది దేవేందర్ గౌడ్ తెలంగాణ రక్షణ సేనలో చేరారు. గురువారం తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి కవితమ్మ సమక్షంలో, కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి రవీందర్ గుప్త ఆధ్వర్యంలో దేవేందర్ గౌడ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి వేణు మాధవ్, రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా కేంద్రంలో పోరాట యోధుడు పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు బిఆర్ఎస్ పార్టీ మద్దతు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. పండుగ సాయన్న 1860 నుండి 1900 వరకు జీవించి. 35-38 ఏళ్ల వయసులో చంపబడినాడు. దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా, అల్లూరి సీతారామరాజుగా సుపరిచితుడు. ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణం పటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు.

అలాంటి మహా నాయకుడి విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుకు బిఆర్ఎస్ పార్టీ తరపున మద్దతు తెలిపిన కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ని కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపిన ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పున్న రాజేశ్వర్ ముదిరాజ్, ఇప్ప శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ కౌన్సిలర్లు గెరిగంటి స్వప్న - లక్ష్మీనారాయణ ముదిరాజ్, కాళ్ళ రాజమణి - గణేష్ ముదిరాజ్, పిట్ల వేణుగోపాల్ ముదిరాజ్, సునూగురి భాను ప్రకాష్ ముదిరాజ్, దాకె అరవింద్ ముదిరాజ్, నాగరాజ్ ముదిరాజ్, దుబ్బాక ప్రసాద్ ముదిరాజ్, చింతల రమేష్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, మాణిక్య శ్రీకాంత్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికై కాంగ్రెస్ గూటికి పద్మాజివాడి గ్రామ పాలకవర్గం

## ఎమ్మెల్యే మదన్ మోహన్ కి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

## రూ.10 లక్షలతో మహిళా సంఘం భవనానికి భూమిపూజ.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా పద్మాజివాడి గ్రామ పాలకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరింది. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి ఆత్మీయంగా ఆహ్వానించారు. పద్మాజివాడి సర్పంచ్ సుబ్బారావు, ఉపసర్పంచ్ రాజశేఖర్, వార్డు సభ్యులు శ్రావణ్ రెడ్డి, రాజేందర్, శివరాజు, సంతోష్, చందు, ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే మదన్ మోహన్ వచ్చిన తర్వాతే ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి వేగం పెరిగిందని కొనియాడారు. పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి ఇంటి ముంగిటకు చేరేలా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాలకు సమాఖ్య భవనాలు, నూతన రోడ్ల నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చొరవతో బోర్లు ఏర్పాటు చేయిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పద్మాజివాడి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, నీటి పైప్‌లైన్ ఏర్పాటు కోసం రూ.10 లక్షల ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామ ప్రజాప్రతినిధులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గుడిసెలు లేని ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని చూడటమే తన లక్ష్యమని, అందుకే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రెండో విడతలో కూడా 2,000కు పైగా ఇందిరమ్మ ఇండ్లను పేద కుటుంబాలకు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో లిరూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘం సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్. ఈ కార్యక్రమంలో సదాశివనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ను పరిశుభ్రంగా పచ్చదనంతో తీర్చిదిద్దాలి





## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంచేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. కలెక్టరేట్ లోని వివిధ శాఖలకు కేటాయించిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను సంబంధిత శాఖలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఊటకుంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కుంట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నీటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ ఆవరణలో పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా డబ్ల్యూడీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మొక్కను నాటారు. మొక్కల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి శాఖ బాధ్యతగా భావించి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్ఓ పాండు, ఏవో మసూద్ హైమద్, శిశు సంక్షేమ అధికారి ప్రసన్న, సీపీఓ మెగ్మా శ్రీధర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారి దామోదర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులు

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

## దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం (షబ్బీర్ అలీ నివాసం) వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం చూపిన మార్గంలో నడుస్తామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని, దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. దేశంలో సాంకేతిక విప్లవానికి, ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదులు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడం, దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఐరేణి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షుడు ఎలే మల్లికార్జున్ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు.



# భవిత హైస్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలోని భవిత హైస్కూల్‌లో గురువారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాలు, వాటి నుంచి రక్షించుకునే విధానాలపై సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్ అవగాహన కల్పించారు. ప్రధానంగా ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌ల మోసాలు, డెబిట్/క్రెడిట్ కార్డ్ మోసాలు, కేవైసీ మోసాలు, యూపీఐ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడి మోసాలు తదితర సైబర్ నేరాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఓటిపి, పిన్, సివివి, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకులు, క్యూఆర్ కోడ్‌లు మరియు యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, సిబ్బందికి సూచించారు. అలాగే, ఏదైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల నివారణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ నరేష్, ఐ4జ సిబ్బంది, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.11248/CMRF-LOC/2026, Dated:19-08-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI MOHAMMED ALI SHABBIR, ADVISOR TO GOVERNMENT, dt.:17-08-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of RANGU LINGA GOUD, S/O RANGU NARA GOUD, H.NO 2-82/1, AMBARPET VILLAGE, DOMAKONDA MANDAL, KAMAREDDY DISTRICT, KAMAREDDY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo GBS.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI MOHAMMED ALI SHABBIR,
ADVISOR TO GOVERNMENT
Copy to:
RANGU LINGA GOUD,
S/O RANGU NARA GOUD,
H.NO 2-82/1, AMBARPET VILLAGE, DOMAKONDA MANDAL, KAMAREDDY DISTRICT, KAMAREDDY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబరిపేట గ్రామానికి చెందిన రంగు నారగౌడ్ కుమారుడు రంగు లింగగౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ళ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగ వెంటనే మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి నారగౌడ్ కుమారుడు లింగగౌడ్ కి ప్రభుత్వ తరపు నుండి చికిత్స నిమిత్తం 2,50,000/- రూపాయలు ఎల్. ఓ. సి ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి లక్ష్మి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్సై ఆంజనేయులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీస్ అధికారి అడ్డదారి. 30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టివేత.కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కేంద్రంలోని చెందిన ఓ వ్యక్తి కేసు విషయంలో స్టేషన్ బెల్ నిమిత్తం రాజంపేట ఎస్సై ఆంజనేయులు ఆశ్రయించాడు. ఎస్సై పని చేసి పెడతానంటూ రూ. లక్ష డిమాండ్ చేశాడు. చివరికి. రూ. 50వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బాధితుడు గతంలో రూ.20 వేలు ముట్టజెప్పాడు మిగతా రూ. 30 వేలు ఇచ్చే క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. పథకం ప్రకారం కామారెడ్డి లోని ఎన్జీవోస్ నివాసంలో బాధితుడు నుంచి రాజంపేట ఎస్సై ఆంజనేయులు రూ. 30వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్యాండగా పట్టుకున్నారు

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణ కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను ఆయన స్మరించుకున్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో, యువతకు అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.
రాజీవ్ గాంధీ ఆశయాలు, దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో,డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,మున్సిపల్ కౌన్సిలర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గడ్డమీది మహేష్,కామారెడ్డి నియోజకవర్గం అధ్యక్షులు మెహర్ బాబా గౌడ్,టౌన్ అధ్యక్షులు సుదర్శన్,డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, డీసీసీ జనరల్ సెక్రెటరీ నిమ్మ విజయకుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ, జమీల్, రంగరమేష్ గౌడ్,సాయి బాబు, సేవాదళ్ జిల్లా యూత్ అధ్యక్షుడు, నర్సల్లా మహేష్,ఆబిద్, నిరంజన్,ఇమరోజ్,శశి,రాహుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టూ వీలర్ మెకానిక్ యూనియన్ కి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ బాబాగౌడ్ కళ్యాణ మండపంలో నిర్వహించిన టూ వీలర్ మెకానిక్ యూనియన్ సర్వసభ్య సమావేశం సందర్భంగా గతంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సొంత ప్లాట్ రిజిస్ట్రేషన్ ఖర్చులతో సహా రిజిస్ట్రేషన్ చేయించి నేడు సభ్యులకి రిజిస్ట్రేషన్ ప్రతులను అందజేసిన బీజేపీ నాయకులు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కుల సంఘాలకు ఇచ్చిన మాదిరిగానే కామారెడ్డి పట్టణంలో పలు యూనియన్ ల సభ్యులకు ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశంతో వారిలో ఎలాంటి మనస్పర్థలు వచ్చిన యూనియన్ కలకాలం ఉండాలంటే దానికి కొంత స్థిరాస్తి ఉంటేనే కలిసిమెలిసి ఐకమత్యంగా ఉంటారనే ఉద్దేశ్యంతో యూనియన్ లకు ఇళ్ల స్థలాలను ఇస్తా అని మాట ఇవ్వడం జరిగిందని అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం రిజిస్ట్రేషన్ ఖర్చులు కూడా తానే భరించి స్థలాన్ని ఇవ్వడం జరిగిందని యూనియన్ సభ్యులు ఒక్క త్రాటిపై ఉండి అదే స్థలం లో మంచి భవనాన్ని నిర్మించుకొని భవిష్యత్తు తరాలకి అందించాలని అన్నారు.



# కె.పి.హెచ్.బి.లో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

## - యువత, ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

**నీలగిరి వార్త:**

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 82వ జయంతి వేడుకలను కె.పి.హెచ్.బి. 252 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశాభివృద్ధికి, ముఖ్యంగా సాంకేతిక రంగంలో ఆధునిక భారతానికి బలమైన పునాదులు వేసిన నాయకుడిగా రాజీవ్‌గాంధీ సేవలను నాయకులు స్మరించుకున్నారు. యువతకు ప్రాధాన్యం కల్పించడం, సమాచార సాంకేతికతను ప్రోత్సహించడం, దేశాన్ని ఆధునికత వైపు నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

**ఆధునిక భారత నిర్మాణంలో కీలక పాత్ర...**

రాజీవ్‌గాంధీ దార్శనికత కారణంగానే దేశంలో సాంకేతిక, సమాచార రంగాల అభివృద్ధికి మార్గం సుగమమైందని నాయకులు అన్నారు. యువతను దేశ భవిష్యత్తుకు చోదకశక్తిగా భావించి వారికి రాజకీయ, సామాజిక రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం, దేశ సమగ్రత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, బి-బ్లాక్ అధ్యక్షుడు తుమ్ వేణు, ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మహిళా బి-బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, సీనియర్ నాయకులు దేశాలు, కొట్టుముక్కల వెంకట్,



బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, కైలాపూర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్, వసంతనగర్ డివిజన్ అధ్యక్షుడు బాబు, గాయత్రినగర్ డివిజన్ అధ్యక్షుడు మస్తాన్‌రెడ్డి, ఫణీంద్ర, గంధం రాజు, అప్పారావు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కె.పి.హెచ్.బి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భార్గవ్, బాలాజీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్యాణ్, వసంతనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా, జయలక్ష్మి, అపర్ణతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు దెంది అరవింద్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆశయాలు, దేశం పట్ల ఆయనకున్న దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ ఆఫీస్ ఏవో కి మెమోరాండం ఇచ్చారు.
ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పటికి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాల ఊసేతకపోవడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.విభజన రాజకీయాలు మానుకొని వెంటనే దేశంలో ఉన్న కోట్లాదిమంది యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా తన ఎన్నికల మేనిఫెస్టోలో రెండు లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇస్తానని హామీ ఇచ్చింది కానీ నెరవేర్చడంలో విఫలమైంది. వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు. ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్ల నిరుద్యోగ యువత దారి తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే దేశంలో ప్రస్తుత పరిస్థితి ప్రభుత్వాల మీద ఇప్పటివరకు ఉన్న నమ్మకాలు పొయ్యి జంజీ ఉద్యమాలు వస్తున్నాయని ఆ ఉద్యమాలను తట్టుకోవడం బిజెపి లాంటి పార్టీలకు కూడా సాధ్యం కావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్లే మోహన్ తో పాటు యువకులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలను దేశం ఎన్నటికీ మరువదు

## రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ

**నీలగిరి వార్త:**

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తి, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం రోడామేస్త్రినగర్ డివిజన్‌లోని మగ్దూంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గూడ ఐలయ్య గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి యువసేన నాయకులు సాయిప్రవీణ్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు మంగ, జయమ్మ, సులోచన, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో కలిసి సద్భావన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త:**

మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గిరి నగర్ డివిజన్‌కు చెందిన కట్టే శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఐడీపీఎల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సద్భావన ర్యాలీలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన సుమారు రెండు వేల మందికి పైగా విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఆయన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు. ముఖ్యంగా టెలికమ్యూనికేషన్, కంప్యూటర్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ భారతదేశాన్ని సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా రాజీవ్ గాంధీకి దక్కుతుందని పేర్కొన్నారు. యువతే దేశ భవిష్యత్తుకు కీలకమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూన శ్రీశైలం గౌడ్ బహుమతులు అందజేసి అభినందించారు. ఇంత పెద్ద స్థాయిలో సద్భావన ర్యాలీని నిర్వహించిన కట్టే శ్రీకాంత్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జై రామ్, గడ్డం రాములు, సత్యనారాయణ, మహేష్ గౌడ్, శివప్రసాద్ యాదవ్, రవికుమార్ గుప్తా, ఉప్పల్ రావు, నరేందర్ గుప్తా, తిరుపతిరెడ్డి, శ్రీనివాసచారి, ప్రైవేట్ పాఠశాలల యజమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సినిమా వార్తలు

## సమాజానికి తప్పుడు సందేశం ఇచ్చే రోల్స్ చేయను: నటుడు సిద్ధార్థ్



ప్రముఖ నటుడు సిద్ధార్థ్ తన వైవిధ్యమైన నటనతో ఎప్పుడూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. తాజాగా ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'ఆపరేషన్ సఫేద్ సాగర్' వెబ్ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతూ సంచలనం సృష్టిస్తోంది. ఈ సిరీస్‌లో సిద్ధార్థ్ తన అద్భుతమైన అభినయంతో మరోసారి విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ తరుణంలో సినిమాల్లో పాత్రలను ఎంపిక చేసుకునే విషయంలో తాను కచ్చితంగా పాటించే కొన్ని కఠినమైన నియమ నిబంధనల గురించి సిద్ధార్థ్ తాజాగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.సినిమాల్లో హీరో అంటే కేవలం గ్లామర్ పాత్రలే కాదని, నటుడిగా తన పరిధులకు తగినట్టుగానే ప్రాజెక్ట్‌లను ఎంచుకుంటానని సిద్ధార్థ్ స్పష్టం చేశారు. ప్రతి సినిమాలోనూ తానే ప్రధాన హీరోగా నటించాలనే మూస పద్ధతిని తాను ఎప్పుడూ నమ్మలేదన్నారు. ఒకవేళ తాను హీరోగా కనిపించని చిత్రాల్లో నటిస్తే, కేవలం ఒక నటుడిగానే ప్రేక్షకులను అలరిస్తానని తెలిపారు. అయితే, పూర్తిగా నెగెటివ్ షేడ్స్ ఉన్న ఒక చెడ్డ పాత్రను పోషించి, ఆ వ్యక్తి తప్పులు చేస్తున్నప్పటికీ అతడే గొప్పవాడని, రియల్ హీరో అని ప్రేక్షకులను భ్రమపెట్టేలా తప్పుదోవ తొక్కించే పాత్రలను తాను ఎప్పటికీ చేయనని కుండబద్దలు కొట్టారు. ఒకవేళ అలా చేస్తే అది తన వ్యక్తిగత సిద్ధాంతాలకు విరుద్ధం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే సినిమాల్లో ఐటెం సాంగ్స్‌లో నటించడంపై సిద్ధార్థ్ తన వ్యతిరేకతను మరోసారి గట్టిగా వ్యక్తపరిచారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఇప్పటివరకు ఎప్పుడూ ఐటెం సాంగ్స్‌లో భాగం కాలేదని, భవిష్యత్తులోనూ చేయనని ఆయన స్పష్టం చేశారు. ఒక మహిళా నటిని నలుగురు పురుషుల మధ్య ఉంచి, ఆమెను కించపరిచేలా లేదా అసభ్యంగా ప్రవర్తించేలా సాగే ప్రత్యేక గీతాలను తాను తీవ్రంగా వ్యతిరేకిస్తానని ఆయన చెప్పుకొచ్చారు.అయితే, సినిమాల్లో విలన్ పాత్రలు చేయడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని సిద్ధార్థ్ స్పష్టం చేశారు. ఒకవేళ తాను విలన్‌గా నటిస్తే, ఆ పాత్రలో అరాచకాలు చేయడానికి అంగీకరిస్తానని, ఎందుకంటే కథ ప్రకారం ఆ సినిమాలో తప్పులు చేసిన విలన్ చివరకు సరైన శిక్ష అనుభవించి అంతం అవుతాడని గుర్తుచేశారు. కానీ, సమాజంలో నేరాలు చేస్తూ, మహిళలను తక్కువ చేసి చూపిస్తూ, చివరకు ఎలాంటి శిక్ష పడకుండా హీరోలా విజయం సాధించే పాత్రలను మాత్రం తాను ఎప్పటికీ అంగీకరించబోనని తేల్చిచెప్పారు. థియేటర్ల నుంచి బయటకు వచ్చే ప్రేక్షకులు అలాంటి తప్పులను ఆదర్శంగా తీసుకునేలా ప్రేరేపించే ఏ ఒక్క పాత్రకూ తాను న్యాయం చేయలేనని, తన సినిమాల ద్వారా ఎప్పుడూ సానుకూల దృక్పథాన్నే అందించడానికి ప్రయత్నిస్తానని సిద్ధార్థ్ వెల్లడించారు.

## 90 ఏళ్ల ఘనమైన నట వారసత్వం మాది



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. ఈ సందర్భంగా నాగార్జునతో పాటు అతడి కుమారులు వారి సినీ ప్రయాణం, యాణించానని, ఇప్పుడు తన కుమారులు నాగచైతన్య, అఖిల్ కూడా అదే బాటలో నడుస్తున్నారని తెలిపారు. సృజనాత్మక రంగంలో క్రమశిక్షణ ఎంత ముఖ్యమో చెబుతూ, షూటింగ్ సెఆకాంక్షించారు. నాగచైతన్య మాట్లాడుతూ.. దాదాపు 90 ఏళ్ల సినిమా ప్రయాణం కాలాతీతమైనదని, తాత నాగేశ్వరరావు, తండ్రి నాగార్జునల నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని చైతూ తెలిపారు. సినిమా పరిశ్రమలోకి వచ్చిన మొదట్లో తనకంటూ ఒక స్టైల్ వెతుక్కునే క్రమంలో ఎంతో ఒత్తిడిని ఎదుర్కొన్నానని, అయితే కాలక్రమేణా సినిమాపై ఉన్న ఇష్టంతో ఆ సవాళ్లను అధిగమించానని చెప్పారు. అక్కినేని కుటుంబం అందించిన లెగసీని కాపాడుకోవడం తమ బాధ్యత అని యంగ్ హీరో అఖిల్ అక్కినేని పేర్కొన్నారు. తమ కుటుంబం నుంచి వచ్చిన వారసత్వాన్ని 'బంగారు బ్యాటన్'తో పోల్చిన ఆయన, దానిని మరింత ముందుకు తీసుకువెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. తాత ఇచ్చిన వారసత్వాన్ని ఎప్పటికీ గుండెల్లో దాచుకుంటామని అఖిల్ భావోద్వేగంగా పంచుకున్నారు.

## ఆనంద్ దేవరకొండ 'ఎపిక్' నుంచి 'మనసా వాచా' మెలోడీ సాంగ్ విడుదల



ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' నుంచి తాజాగా ఒక అద్భుతమైన మెలోడీ సాంగ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'మనసా వాచా' అంటూ సాగే ఈ మ్యూజికల్ ట్రీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ అందించిన మధురమైన బాణీలు ఈ పాటకు ప్రాణం పోశాయి. వినడానికి ఎంతో ప్రశాంతంగా, హృద్యంగా ఉన్న ఈ గీతాన్ని లెజెండరీ సింగర్ కె.ఎస్. చిత్ర మరియు చరణ్ శ్రీపతి ఎంతో అద్భుతంగా ఆలపించారు. వీరిద్దరి మాయాజాల గళం పాటలోని భావోద్వేగాన్ని మరింత ఎలివేట్ చేయగా, శ్రీహర్ష ఇమాని అందించిన అర్థవంతమైన సాహిత్యం పాటలోని మాధుర్యాన్ని రెట్టింపు చేసింది.ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ సరసన వైష్ణవి కథానాయికగా నటిస్తుండగా, టాలెంటెడ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11, 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదలైన ఈ మెలోడీ సాంగ్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

## 'ఆషికీ 2' హీరోతో రొమాన్స్.. బాలీవుడ్‌కి భాగ్యశ్రీ భోర్సే



దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనదైన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి భాగ్యశ్రీ భోర్సే బాలీవుడ్‌లో జాక్‌పాట్ కొట్టారు. 'ఆషికీ 2' ఫేమ్ ఆదిత్య రాయ్ కపూర్ సరసన ఆమె కథానాయికగా నటించేందుకు రంగం సిద్ధమైంది. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మిలప్ జవేరి తెరకెక్కించనున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలు ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.ప్రముఖ నిర్మాణ సంస్థ టి-సిరీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. గత నెలలో అధికారికంగా ప్రకటించిన ఈ చిత్రం, పూర్తి స్థాయి ఇంటెన్స్, వయొలెంట్ అండ్ మ్యూజికల్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మిలప్ జవేరి తనదైన శైలిలో హై-పిచ్ రొమాంటిక్ డ్రామాగా ఈ సినిమాను మలచనున్నారు. ఇందులో ఆదిత్య రాయ్ కపూర్ ఎమోషనల్ అండ్ లేయర్డ్ ఉన్న వైవిధ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో కథానాయకిగా భాగ్యశ్రీ భోర్సేను ఖరారు చేశారని, త్వరలోనే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమై 2027లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.భాగ్యశ్రీ సినీ కెరీర్‌లో ఈ ప్రాజెక్ట్ ఒక బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్ అనే చెప్పాలి. గత కొద్దికాలంగా ఆమె సౌత్ ఇండస్ట్రీలో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో దూసుకెళ్తున్నారు. రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆమె, రౌడీ హీరో విజయ్ దేవరకొండతో 'కింగ్ డమ్', అలాగే స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తో కలిసి 'కాంత', ఇటీవల అఖిల్‌తో కలిసి లెనిన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నారు. హిందీలో ఇంతకుముందు కొన్ని చిన్న పాత్రలు చేసినప్పటికీ, ఇప్పుడు ఏకంగా టి-సిరీస్ లాంటి దిగ్గజ బ్యానర్‌లో, ఓ స్టార్ హీరో సరసన లీడ్ రోల్ చేయడం ఆమె కెరీర్‌కు మైలురాయిగా నిలవనుంది. త్వరలోనే చిత్ర యూనిట్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## శర్వానంద్ 'భోగి' సినిమా విడుదల వాయిదా.. అసలు కారణం ఇదే




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని వాస్తవానికి ఆగస్టు 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా చిత్ర యూనిట్ నుంచి వెలువడిన సమాచారం ప్రకారం ఈ సినిమా అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు రావడం లేదు. వీఎఫ్ఎక్స్ (ఎఫీశ) పనులకు మరింత సమయం పడుతుండటంతో ఈ సినిమా విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తుంది. సినిమాలోని విజువల్ స్కేల్, పీరియడ్ వరల్డ్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లను ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమంగా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ఈ వాయిదా వేసినట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ పనులు పూర్తిగా పూర్తయిన తర్వాత కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు.

## మమితా బైజు ..మరో మూవీతో సిద్ధం



'ఇప్పుడెందుకు చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావు' అంటూ 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంతో ఇటీవలే తెరపై సందడి చేసి కుర్రకారుని ఆకట్టుకుంది అందాల తార మమితా బైజు. ఇప్పుడీ జోష్‌లోనే మరో ప్రేమకథతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీగా ఉంది. ఆమె, నివిన్ పౌలీ జంటగా నటించిన చిత్రం 'బెత్లెహెం కుడుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీశ్ ఏడీ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు సినీప్రియుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో భాగంగానే తాజాగా మరో పోస్టర్‌ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది మమిత. అందులో ఆమె కూర్చొని చిరునవ్వులు చిందిస్తూ ఆకట్టుకుంటుంది. ఫహాద్ ఫాజిల్, దిలీష్ పోతాన్ నిర్మించిన ఈ రొమాంటిక్ ప్రేమకథా చిత్రం ఈ నెల 21న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది.